# నిర్జీవాలు

జీవంలేని ఎన్నో నిర్జీవాలు, జీవంవుండే అనేక జీవులకి, జీవంపోసి, జీవులకన్న మిన్నగా జీవించి, జీవిజీవన భవితవ్యానికి ఎంతో తోడ్ప డుతున్నాయి. ఈ జీవిత సత్యాన్ని మనం గుర్తించకపోయినా, గుర్తించడానికి సమయం లేకుండా యాంత్రికంగా, మనజీవితయంత్రాలు మంత్రాలు వేసినట్టు నడచిపోతున్నా-సత్యం సత్యమే!


ఆశ్చర్యమే మరీ!

జీవించివున్నా, జీవచ్ఛంలా జీవించే ఒక జీవికి, జీవంలేని ఒకనిర్జీవ వస్తువు జీవ శక్తి నిచ్చి, అతన్ని పునర్జీవితున్ని చెయ్యటం ఆశ్చ ర్యమే!

అజంతా, ఎల్లోరాగుహల్లో, నవనవోన్మే షణా జీవచైతన్యంతో, రసహృదయాలను ఆనందడోలలూగించే, అత్యద్భుతశిల్పసంపద చూశాక అవి నిర్జీవాలైనప్పటికీ, జీవించివున్న మనకి నవజీవన చైతన్యం ఇవ్వటంలేదూ! 'ప్రేమ' అనే రెండక్షరాలను అయిదు అక్ష రాల 'తాజ్ మహాల్'గా మార్చిన షాజహాన్ గానీ, అందుకు కారణమైన అందాలరాణి, ముంతాజ్ గానీ-నేడు లేరు. వారిస్మృతిగా, షాజ హాన్ అనిర్వచనీమైన ప్రేమామృతాన్ని, వే నోళ్ళ, వేయేళ్ళ చాటుతూ, ప్రేమకు ప్రతి రూపంగా, కళకు నిలయంగా, అందానికి ఆట పట్టుగా నిల్చి, దేశవిదేశాలలో అనంతఖ్యాతి పొందిన తాజ్ మహల్ ఒక నిర్జీవరాతి సమాధి కాదూ?

అయినా, ఆ నిర్జీవ రాతిసమాధి, ఎన్నోరస హృదయవీణలను సతతం మేళవించి, శృతి చేస్తూనేవుంది.

వేపాక్షి, రామప్ప దేవాలయాల్లో బస వన్నలను చూస్తే అవి నిర్జీవమైనవని ఎవరను కోగలరు? అవి ఏ నిమిషంలో జీవాన్ని పోసు కుని, అంకెవేస్తాయో అని, అనిపించకమానదు



మ్యూనిచ్ నగరంలో నగరమనదగిన విశ్రాంతి భవనం (1253) ఆరబెల్లా అపార్ట్ మెంట్ హోటల్ - 21 అంతస్తులు - ఆధునిక, సౌకర్యములుగల 850 ప్రత్యేకమైన గదులు... 1972 మ్యూనిచ్ క్రీడోత్స వానికిగాను ప్రత్యేకంగా నిర్మించబడుతున్నది.

అంతదూరం పోకుండా మనకి దగ్గరగా వుండే, మనతోనే మనలోనేవుండే విషయాన్ని తీసుకోండి!

ఆ మధ్య జానకి పురిటికి వెళ్ళింది. జానకి నా బహిర్ప్రాణం. ఆమె లేని నా జీవితానికి బహుశః అర్థం వుండదు. భౌతికంగా మేము ఇరువురమే అయినా, రసాత్మకంగా మేం ఒక్కళ్ళమే!

సాయంత్రం, ఈజీఛైర్‌లో మేనువాల్చి, జానకి ఎప్పుడు వస్తుందా అని కేలండరు కేసి చూశాను. దానిమీద అందమైన పాపాయి కిలకిల నవ్వుతూ ఆడుకుంటున్నాడు, బొద్దుగా, ముద్దుగా హృదయాన్ని పరవశింపచేసే ఆ పాపాయి, నిర్జీవమైన కేలండర్లో వున్నాడు. అది బొమ్మే అయినా ఎంత ఆహ్లాదకరంగా వుంది!

దాని మేకుకి ఒకగాజు కనిపించింది. అది ఎంతో బరువుగా ప్రేమవిశ్వాసాలు చేస్తోంది. తేచి, ఆగాజు చేతిలోకి తీసుకున్నాను.


రచన :

÷ మాస్టర్ రవి ÷

గుండ్రని ఆ గాజులో, అలాగే వుండే జానకి ముఖం నవ్వుతూ కనిపించింది. ఆ నవ్వులు వేయి వెన్నెలలు, లెఖలేనన్ని మల్లెల గుబాళింపులు.

ఆ గాజు మా ప్రేమకు ప్రతినిధిగా. పాత రోజుల పవిత్రస్మృతిగా, ఎన్నో కథలు మరెన్నో మధురగాథలు—అలా అలా ఆచేతుల్లో వుండే చెప్పింది.

ఆ గాజు నా ప్రాణం. అది నా జానకికి ప్రతినిధి. ఇంతకీ, అది వజ్ర వైఢూర్యం తాపితంచేసిన బంగారు గాజు కాదు. లతాని కుంజ సమన్వితమై, కళాత్మక, రసాత్మక, భావోద్వేగ, భావోద్రేక రసస్ఫూర్తిగల గాజు కాదు. కనీసం వెండి గాజుకూడా కాదు. అఖరికి కొంతకాలం నిల్చే రబ్బరుగాజుకూడా కాదు.



మ్యూనిచ్ భూగర్భ రైల్వే:- 1972 ఒలింపిక్ క్రీడల్ని (1215) పురస్కరించుకొని, వచ్చే జనసందోహానికి ప్రయాణ సౌకర్యాల ఇబ్బంది లేకుండా మెయిన్ రైల్వే స్టేషన్లతో కలుపుతూ మ్యూనిచ్ భూగర్భంలో ప్రత్యేకంగా రైలుమార్గం నిర్మించబడుతున్నది.

అదొక మామూలు సాదా గాజు - గాజు! వెల పది పైసలైనా వుండదు.

అయితేనేం? దానికున్న విలువ, అది సంతరించుకున్న పవిత్రత అమూల్యం.

ఇంతైనా అదొక నిర్జీవవస్తువే. గానీ, ఎన్ని మధుర స్మృతులు, మనసులో మరల మరల మననం చేయించగలిగింది! హో... నిర్జీవమైనవైనా ఎంతటి జీవశక్తి గలవి ఇవి!

ఇక వంటింట్లోకి వెళ్తే, అక్కడి ప్రతి వస్తువూ, జానకిగూర్చి ఎన్నో విషయాలు చెప్పాయి. అన్నీ నిర్జీవమైనవే!

ఈమధ్య ఒక పడిపోయిన పాత కోట చూడ్డం తటస్థపడింది. అది చూస్తూంటే, ఆ నాటి వైభవాన్ని తలుచుకుంటూంటే, అబ్బ ...కళ్లు కన్నీటి కడవలే ఐనై. అక్కడ ఒక విరిగిన చప్టామీద పడిపోతూ, ముక్కలయ్యే ఇటికల గోడపక్కన కూర్చున్నప్పుడు, ఆ లక్షలాది ఇటికల్లో, విరిగిపోతూ, మట్టిలో కలిసిపోబోయే ఒక నిర్జీవమైన ఇటిక చెప్పిన- ఆనాటి, ఒకనాటి - రంగారు, బంగారు, పొంగారు జీవితాల జీవిత కథనం - జన్మలో మర్చిపోగలనా?

ఆ నిర్జీవమైన ఇటిక, తిరిగీ తల్లితో కొన్నాళ్ళకు కల్సిపోబోయే ఆ ఇటిక—, ఆ కోట పాత ప్రాభవాన్ని, అందాల రాణుల సోయగాల్ని, చిలిపి యువ రాజుల శృంగార చేష్టల్ని, మహారాజుల వీర రసోగ్రతని, మంత్రుల మంత్రాగాన్ని, కౄరుల కుటిల తత్వాన్ని, ఆఖరికి శత్రు రాజుల వికటాట్ట హాస్యాన్ని-ఎన్ని-ఎన్నని-చూసింది! అన్నిటినీ నాటినుండి నేటివరకూ, మూగగా, ఏ వులుకూ పలుకూ లేకుండానే, నిర్జీవంగా చూస్తూనే వుంది. ఇంకా ఎన్ని చూడబోతోందో! అదొక మూగ సాక్షి! ఈ సకల మానవాళికీ తెలీని ఎన్నో రహస్యాలు దానికి తెలుసు. గానీ - అది మనకి ఒక నిర్జీవి!

అయితే - అది నిజంగా నిర్జీవేనా!

వింటే ఆశ్చర్యంగా వుండొచ్చేమోగాని-,, జైల్లో ఏడేళ్ళు కఠినశిక్ష అనుభవించి, ఎప్పుడు విడుదలౌతానా అని ఎదురుచూచే దొంగకి—ఆఖర్న ఆ విడుదల రోజు వస్తుంది.

తోటి మానవుడు అతణ్ని చిన్నచూపు చూసినా, కొన్ని నిర్జీవ వస్తువులు అతణ్ని ఆదరించాయ్! అందుకే తాను ఏకాంతంగా వున్నప్పుడు, తనకి తోడై, నీడై, స్నేహితుడై. తల్లై — హామేషా వున్న ఇనుపకటకాలు, కూర్చొన్న తిన్న నేల, తిన్నకంచం, తాగినగ్లాసు, కప్పుకున్న దుప్పటి ఇవి-ఇవన్నీ నిర్జీవమైనవే అయినా, వాటిపై, అతని ప్రేమ, అనురాగం విడిచి రావడానికి ముందు ' — ఇవన్నీ నేను వుపయోగించినవి — ' అనే ఒకవిధమైన మమత, మమకారం, అనుబంధం ఇట్లాంటి అనేక వివిధ వైవిధ్య భావనాలహరి అతన్ని చుట్టుముట్టిస్తుంది.

హాయిగా జైలు విడిచి బయటకు వచ్చే ముందు ఈ భావం కలుగుతుందంటే ఆశ్చర్యంగా వుండొచ్చు. గానీ ఇదినిజం. మనిషిల్లో కలిగే ప్రేమ, నిర్జీవవస్తువులు మూగగా చెప్పే కథనాలు, గుడ్డిగా చూసేచూపు, కాళ్ళు లేకుండా నడిచే తీరు, చేతుల్లేకుండా పిలిచే

విధానం-ఇవి ఇవన్నీ అర్థంచేసుకోవడం చాలా కష్టం.

మనిషి దొంగగా పుట్టడు, అనేక కారణాల వల్ల దొంగగా తయారవుతాడు. తా నెలాంటి పరిస్థితిలో దొంగతనం చేయాల్సి వచ్చిందో, ఎందుకు తనకీ దుస్థితో-ఎవరికీ అక్కర లేదు!! జైల్లో-నాలుగు గోడలమధ్య ఇనుపకటకాల సంకెళ్లూ ప్రవేశించేటప్పటికి, ఈ మానవాళిపై తీవ్రనిరసన, భయంకరమైన ప్రతీకార వాంఛ- అతనిలో తలెత్తుతుంది. మనిషి దొంగ ఔనోకాదో చెప్పలేంగాని ఇప్పుడు నిజంగా రాక్షసుడై పోతాడు. కోపోద్రిక్తతతో అక్కడి నిర్జీవ వస్తువులపై గుడ్లురుముతాడు. తాపీగా అతనిలో మార్పు ప్రారంభమౌతుంది విచిత్రమైన సంచలనం కలగ నారంభిస్తుంది. సత్యానికి, న్యాయానికి ధర్మానికి ప్రతినిధులైన స్వర్గీయగాంధి, నెహ్రూ, శాస్త్రీలవంటి వారి ప్రతిరూపాలు మనసులో మెదుల్తాయి. వారు ఒకకారణంగా జైలు కెళ్ళినవారే! ఇలాంటిగదిలోనే ఇలాంటి చోటే అలాంటి మహామహులు గడిపారు. వారి పవిత్ర పాద స్పర్శచే ఇవన్ని పునీతమైనాయ్. వారి నిర్మల ఛాయలు అతనిపైబడి అతడు మంచి వాడౌతాడు.అంతేగాని, జైల్లో వారిచ్చిన శిక్ష శిక్షణలవల్ల ఈతడు మంచివాడు కావడంలేదేమో అనిపిస్తుంది; నిర్జీవమైన అనేకవస్తువుల మూగ ప్రబోధాలవల్లనే మళ్ళీ మంచివాడౌతాడు.

× × ×

గత ఎన్నో ఏళ్ళుగా నిర్జీవమై, పనికిరాకుండా పడివున్న ఒక బండ రాయిని తీసుకుని, శిల్పి, ఒక అద్భుత దేవతామూర్తిని దానిలో మలుస్తాడు, అది దేవుడై, గుళ్లో వేలాది ప్రజల మన్ననలు, పూజలు అందుకుంటుంది. ఆ నిర్జీవమూర్తిముందు మహారాజూ, పేదవాడు, బ్రాహ్మణుడు, మాలవాడూ, అంతా సాష్టాంగపడతారు.

వేలాదిమంది ఆ నిర్జీవ ప్రతిమకు పూజలు చేసి ప్రార్థిస్తున్నా, చలనరహితంగా అతడక్కడే వుంటున్నాడు. సకల మానవాళిచే ఎన్ని పూజలు, ప్రార్థనలే, ఆ మూర్తీభవించిన మూర్తిని తాకి, తిరిగీ మనకు ఆశీస్సులుగా లభ్యమౌతున్నాయి. ఏదో తెలియని, మన మూహించలేని ఒక అద్భుతశక్తిద్వారా, ఆ నిర్జీవమూర్తి, సకల చరాచర ప్రపంచానికీ సహాయపడుతూనే వున్నాడు.

జీవంలేని గంట, ఎందరి గుండెల మంటల్నో తన గణగణ గంటారావంతో ఆర్పేస్తోంది. ప్రాణంలేని గుడి గంటలు, ఎందరి ప్రాణులకో నిజమైన ప్రాణాల్ని ఇస్తున్నాయి. జీవితాల్ని ప్రసాదిస్తున్నాయి.

మనదేశ ఔన్నత్యాన్ని, సంస్కృతినీ వేనోళ్ళ, వేయేళ్ళుగా చాటుతున్న హిమవత్ పర్వతాలు, గంగా, యమునా, సరస్వతీ నదులు, చెదిరిపోని, తరిగిపోని శిల్ప సంపద- ఇవన్నీ నిర్జీవాలే!

నల్లని బొగ్గు-, వేల సంవత్సరాల వాతావరణ ప్రభావంవల్ల తలమానికమైన వజ్రంగా తయారౌతోంది. భారతదేశ చరిత్ర ప్రసిద్ధమైన కోహినూర్ వజ్రం ఇప్పుడు ఎలిజబత్ రాణి తలపై నిలిచి, నిర్జీవమైనదే అయినా, మూగగా, కొన్ని వేల సంవత్సరాల చరిత్రను చాటుతూనే వుంది. అత్యద్భుత జీవశక్తిగలవి నిర్జీవాలు!

అందుకే, ఆలోచిస్తే—

'జీవులెందరో నిజానికి నిర్జీవులు-

నిర్జీవులే నిజమైన జీవులు—'

అనిపిస్తోంది!